తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
శనివారం
18 ఏప్రిల్ 2026
పేజీలు : 8

## చింతకాని మద్యం సిండికేట్‌లపై
# ప్రకంపనలు

### జనంసాక్షి కథనానికి ప్రజలనుండి విశేష స్పందన

○బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు:ఎక్సైజ్ శాఖ కమిషనర్ జి . నాగేందర్ రెడ్డి ○నివాస గృహాల మధ్యనే బెల్ట్ షాపులు ఉండటం వల్ల అర్ధరాత్రి వరకు కార్యకలాపాలు ○ నిద్రాహారాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు:ఏ . నాగేందర్, ○చింతకాని మండల పరిధిలోని ఒక గ్రామస్తుడు




**చింతకాని, ఏప్రిల్ 17(జనంసాక్షి)**
చింతకాని మండలం మద్యం సిండికేట్ మాయాజాలంపై జనం సాక్షిలో వచ్చిన కథనానికి జిల్లా వ్యాప్తంగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఒక చింతకాని మండలం లోని పలు వైన్ షాపుల యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ముడుపులు చెల్లించి యదేచ్ఛగా వారికి పరిమితి ఉన్నచోటనే మధ్య విక్రయాలు అమ్మకుండా వేరే గ్రామాలకు అత్యధిక రేట్స్ కు అమ్ముతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న నిర్వహికులకు కూడా గుబులు మొదలైంది.
ఇప్పటికే మద్యానికి బానిసై అనేక కుటుంబాలు వీధి బారిన పడటమే కాకుండా, కొన్ని కుటుంబాలు మానసిక శోభకు గురై భార్యాభర్తల మధ్య గొడవలు, ఆత్మహత్యల వంటి దుర్ఘటనలకు దారితీస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న అక్రమార్కులపై కొరడా ఝుళిపించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ముడుపుల మత్తులో తోలతూగుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైన్ షాపుల నిర్వాహకుల వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతూ దగా రాజ్యమేలుతున్న పరిస్థితి నెలకొంది.
ముఖ్యంగా చింతకాని మండలంలో జరుగుతున్న అనధికార బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిగతా 2లో



# అడవికి నిప్పు
### నిద్రలో అటవీ అధికారులు

**గుండాల,ఏప్రిల్ 17 (జనంసాక్షి);**
గుండాల మండలంలోని కాచనపల్లి అటవీ ప్రాంతంలో రోడ్డు పక్కన రిజర్వ్ ఫారెస్ట్ లో మండుతున్న అడవి ప్రాంతంలో మంటలను అదుపులోకి తీసుకునే నాథుడే లేకపోయాడు.రెపో మాపో మొదలయ్యే బీడీ ఆకుల క్రోనింగ్ కోసం సహకరించినట్టుగా రోడ్డు పక్కన అటవీ ప్రాంతంలో ప్రూనింగ్ ఫైర్ (బీడీలకు కొత్త ఆకులువచ్చే విధంగా) విధంగా చేస్తున్నారు.ఇల్లందు నుండి గుండాల వస్తున్న ప్రజలు ఇంత జరిగిన చోద్యం చూస్తున్న అధికారులను ఏం అనాలో అర్థం కాక మండల ప్రజలు అధికారుల జవాబు కోసంఎదురు చూస్తున్నారు.

# కల్లం మిర్చి చోరీ
### పోలీసులకు పిర్యాదు

**కారేపల్లి,ఏప్రిల్17(జనంసాక్షి) :**
కల్లంలో ఆరబోసిన మిర్చిని గుర్తుతెలియని వ్యక్తులు అపరించిక వెళ్ళిన ఘటన కారేపల్లి మండలం గుడితండాలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలు భూక్యా పద్మ తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడితండాలో భూక్యా పద్మ కు చెందిన మిర్చి తోటను ఏరి కల్లం లో ఎండబెట్టింది. కల్లం వద్ద సీసీ కెమెరాను ఒర్పాటు చేశారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అప్పీ ఆటోలో వచ్చి సుమారు 12 క్వింటాళ్ల మిర్చిని ఎత్తుకెళ్ళారు. తెల్లవారిన తర్వాత వచ్చి చూడగా కల్లంలో మిర్చి కనిపించలేదు. సీసీ కెమెరా లో రికార్డులో కొందరు మిర్చిని ఆటోలో ఎత్తుకెళ్లినట్లు ఉందని వారిని గుర్తించి న్యాయం చేయాలని బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసింది. భర్త చనిపోయిన కుటుంబ భారాన్ని మోస్తున్న నేను అప్పు చేసి మిర్చితోట వేశానని కల్లంలో మిర్చి ఎత్తుకెళ్లటంతో ఏమి చేయాలో దిక్కుతోచటం లేదని బాధుతురాలు ఆవేదన వ్యక్తం చేసింది.




# సబ్ జైలును తనిఖీ చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ ను రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు.జైలు పరిసరాల పరిశుభ్రత, ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల సమస్యలు, అవసరాలు గురించి వివరాలు తెలుసుకున్నారు.జైలులో ఉన్న ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన డీజీ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సరిపడా నిల్వ ఉంచాలని సూచించారు. జైలులో భద్రతా లోపాలు ఎక్కడైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని అధికారులకు మిగతా 10లో

## పక్షపాతం లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు
### కేసీఆర్ విధానాలతో అప్పల ఊబిలో రైతులు
### మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కారేపల్లి,ఏప్రిల్17(జనంసాక్షి) :**
పథకాలను పేదలకు వర్తింప చేసి అమలు చేయటంలో ఎలాంటి పక్షపాతం వహించటం లేదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోసైటీ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం మాధారంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా సోసైటీ పర్సన్ ఇంచార్జ్ గుడివాడ మేరి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్ వంటి పథకాల అమలులో పారదర్శకత పాటించామన్నారు. గత ప్రభుత్వ హాయాంలో పక్షపాతం, అవినీతి చోటుచేసుకుందని దాని ఫలితమే అధికారం దూరమైనట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ విధానాలతో రైతులు అప్పులు పెరిగాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ.లక్ష రుణమాఫీ చేయకపోవటంతో మిగతా 2లో





# రైతు క్షేమమే ధ్యేయం
### మండల వ్యాప్తంగా ఐకెపి కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్ ఏప్రిల్17(జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా ఐకెపి కేంద్రాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మండల సామెల్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని అన్నారు ఈ కేంద్రాలలో ఐకెపి నిర్వాహకులు రైతులకు అన్ని వసతులు కల్పించాలని రైతులు ధాన్యంలో తేమశాతం లేకుండా ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని వారు అన్నారు నూతనకల్లు అలుగునూరు లింగంపల్లి దిర్శనపల్లి ఎర్రపహాడ్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిగతా 7లో

# చింతకాని మద్యం సిండికేట్‌లపై ప్రకంపనలు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎక్సైజ్ శాఖ పనితీరుపై ప్రజల్లో అపనమ్మకం పెరుగుతోంది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ పర్మిట్లు ఇచ్చి బెల్ట్ షాపులకు అనధికారికంగా అనుమతులు కల్పిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం చింతకాని మండలంలో చింతకానిలో రెండు వైన్ షాపులు, నాగులవంచలో ఒక వైన్ షాపు మాత్రమే కేవలం రిటైల్ అమ్మకాలకే పరిమితమై ఉండాలి. అయితే, చింతకాని మండలంలోని రెండు వైన్ షాపులు, నాగులవంచలోని ఒక వైన్ షాపు కూడా పర్మిట్ రూములకు అనుమతి లేకపోయినా అనధికారంగా పర్మిట్ రూములను ఏర్పాటు చేసి అధిక ధరలకు తినుబండారాలు విక్రయిస్తూ లాభాలు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

బెల్ట్ షాపుల విషయానికొస్తే, మండలంలోని ప్రతి గ్రామంలో కిరాణా దుకాణాల వెనుక భాగాల్లో గ్లాసుల శబ్దాలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల ముందు చిన్న హోటల్ నడుస్తుండగా, వెనుక మాత్రం బార్ స్థాయిలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు క్వార్టర్ బాటిల్‌పై రూ.40 వరకు, బీర్ బాటిల్‌పై రూ.50 నుండి 60 వరకు అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక వైన్ షాపుల్లో దొరకని బీర్లు కూడా అనుమతి లేని బెల్ట్ షాపుల్లో అధికంగా లభించడం గమనార్హం.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి గ్రామాల్లో నిఘా పెంచకపోతే మరింత మంది మద్యానికి బానిసలై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిద్రాహారాలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు:**

ఏ . నాగేందర్, చింతకాని మండల పరిధిలోని ఒక గ్రామస్తుడు మాట్లాడుతూ, చింతకాని మండలంలో అనధికారంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. నివాస గృహాల మధ్యనే ఈ షాపులు ఉండటం వల్ల అర్ధరాత్రి వరకు కార్యకలాపాలు కొనసాగి నిద్రలేమి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. శుభకార్యాల సమయంలో యువత మద్యం సేవించి బాణసంచా పేల్చడం, డీజే కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలతో గ్రామాల్లో శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తాం:**

ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జనం సాక్షిలో వచ్చిన కథనం తమ దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి చింతకాని మండలంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపులను గుర్తించి వాటిపై కూడా చర్యలు తీసుకుంటామని, త్వరలో వైన్ షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలను మరోసారి స్పష్టం చేస్తామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



## ఎస్ఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 18 (జనంసాక్షి)**

తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కూచిపూడి జగదీష్ కి శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆయన ఎనలేని కృషి చేశారని, జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి గొడవలు కాకుండా విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేశారని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పోట్ల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తురక వేణు, పుల్లూరి మలుసూ రు,గాదరి బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు బడి వద్దు- ప్రభుత్వ బడి ముద్దు

### ప్రభుత్వ పాఠశాలలో చేరండి- భవితకు బంగారు బాట వేయండి

**దేవరకొండ, ఏప్రిల్ 17(జనం సాక్షి)**

మైనంపల్లి గ్రామపంచాయతీలో విద్యార్థుల తల్లిదండ్రులను మోటివేట్ చేస్తు శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత విద్యావంతులై, మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ఉపద్యాయురాలు భాగ్యలక్ష్మి. జగదీష్. వార్డు సభ్యులు లక్ష్మీ ప్రశాంత్. సునీత బద్దు.అంగన్వాడీ టీచర్ కొర్ర బుజ్జి తదితరులు ఉన్నారు.

## రేపు ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీని విజయవంతం చేద్దాం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్

**టేకులపల్లి, ఏప్రిల్ 17(జనంసాక్షి):**



ఈనెల 19న ఖమ్మం పట్టణంలోని మమతా కాలేజీ గ్రౌండ్స్ లో సాయంత్రం ఐదు గంటలకు జరిగే బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని టేకులపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ పిలుపు నిచ్చారు. పార్టీ ఆవిర్భవ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 19న ఖమ్మం పట్టణంలోని మమత కాలేజీ గ్రౌండులో పార్టీ మినీ ప్లీనరీని నిర్వహించాలని పార్టీ నిర్ణయించినది. ఈ మినీ ప్లీనరీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు, మన మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ బానోత్ హరిప్రియ సూచనల మేరకు టేకులపల్లి మండలం లోని ,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ జడ్పిటిసి, సీనియర్ నాయకులు,మాజీ ఎంపిటీసీలు,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు,మాజీ సర్పంచులు,విద్యార్థి, యువజన నాయకులు, వార్డ్ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరు కావాలని కోరారు.

## జాగృతి పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ల ఆవిష్కరణ



**టేకులపల్లి,ఏప్రిల్ 17(జనంసాక్షి):**

మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 25 ఏర్పాటు చేసే నూతన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న మాట్లాడుతూ ఏప్రిల్ 25 న నిర్వహించ నున్న కార్యక్రమం రాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యాయాన్ని లిఖిస్తుందని తెలిపారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో, విస్మృతికి గురైన తెలంగాణ జాతీయవాద గళాన్ని మళ్లీ వినిపించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వీరన్న పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, జాగృతి జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు శివ నాయక్, సురేష్, కృష్ణ, విజయ్, రాము, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో 'సున్నా' బాల్యవివాహాలే లక్ష్యం!

### జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత పిలుపు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 17 (జనంసాక్షి ):**

ఈ వేసవి సెలవులను పిల్లలు ఆనందంగా, ఆహ్లాదకరంగా గడపాలని, ఒక్క బాల్యవివాహం కూడా నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సంక్షేమ అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత పేర్కొన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికలను శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ?శిశు సంక్షేమ శాఖ తరపున అన్ని రకాల జాగ్రత్తలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొందరు తల్లిదండ్రులు వివిధ కారణాలతో తమ పిల్లలకు వివాహ వయసుకు ముందే పెళ్లిళ్లు చేయడానికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. బాలికా సాధికారత కోసం జిల్లాలో అంగన్వాడీల ద్వారా నిరంతర నిఘా, కౌమార బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, 'బేటీ బచావో?బేటీ పడావో", 'సుకన్య సమృద్ధి యోజన' వంటి పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ బాల్యవివాహాల అంశం ఆందోళన కలిగిస్తోందన్నారు.ప్రతి ముగ్గురిలో కనీసం ఇద్దరు మహిళలు పదో తరగతి కూడా పూర్తి చేయకపోవడం మహిళల అభివృద్ధికి, సామాజిక పురోగతికి పెద్ద అడ్డంకిగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేసవి సెలవుల్లో "0 (సున్నా) బాల్యవివాహాలు" లక్ష్యంగా పెట్టుకుని అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాలల సమస్యలు, బాల్యవివాహాలపై సమాచారం ఉంటే చైల్డ్‌లైన్ 1098కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో బాలికలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, వారు ఎంతవరకు చదవాలనుకుంటే అంతవరకు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. మగ, ఆడ పిల్లలను సమానంగా చూడటం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత వహించాలనీ, బాల్యవివాహం చేసి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడం బాధాకరమని అన్నారు.

ముందస్తు వివాహం బాలికలకు శాపంగా మారుతుందని, ఆరోగ్యపరంగా, సామాజికంగా, కుటుంబ పరంగా మానసిక సమస్యలు, గృహహింస, అవగాహనలేమి, అపరిపక్వత కారణంగా జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో బాల్యవివాహాలు పూర్తిగా నివారించి ప్రతి బాలిక ఉన్నత స్థాయికి చేరుకుని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్, ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్, పగిడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ టీజీఈ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు, తహశీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని అన్నారు.రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలని కోరారు.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మన్నూరు నాగన్న, టీపీయుఎస్ జిల్లా అధ్యక్షులు యామ రమేష్, సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల దేవరాజ్, డిటి లాలు , జీపీఓల సంఘం అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జూలకంటి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### సామూహిక నిరసనలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు

**దేవరకొండ, ఏప్రిల్ 17 (జనంసాక్షి )**
దేవరకొండ కు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, రిటైర్డ్ ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో సామూహిక నిరసన చేపట్టారు.తమకు రావలసిన 5 విడతల కరువు బత్యం,.2023 నుండి అమలు కావలసిన పేరివిజన్ కమిషన్, నగదు రహిత హెల్త్ కార్డులు,.2024 నుండి నేటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు వారికి రావలసిన గ్రాడ్యూటీ, కమ్యూటేషన్, జి. పి. ఫ్ అందక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే మంజూరు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్డిఓ ,తహసీల్దార్ కార్యాలయలలో వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్,ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్య, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య, పెసర వెంకన్న, నందులాలు, మహమ్మద్ మౌలానా,మోటమర్రి పురుషోత్తం, బొలుసాని సత్యనారాయణ, కోర్వి లక్ష్మయ్య,కోటయ్య,ముత్యాలులక్ష్మి, లక్ష్మి, అజుబా, స్వర్ణలత, చారి, సత్యం తదితరులు పాలుగొన్నారు.








## హలో తెలంగాణ ఉద్యమకారుడ - చలో హైదరాబాద్

**కోదాడ,( జనంసాక్షి):**
హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం కోదాడ పట్టణంలోని అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కోదాడ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ శనివారం హైదరాబాద్ తార్నాక మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరగబోవు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం సభను విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు పిలుపునిస్తూ ప్రతి మండలం, ప్రతి గ్రామం నుంచి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో రావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట్లూరి వెంకటేశ్వర్లు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, ధారావత్ సైదులు, తొలి దశ మలిదశ ఉద్యమకారులు ఏనుగుల యల్లేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎస్ కే మీరా, బొమ్మకంటి వీరబాబు, కరుణాకర్, మండవ నాగేశ్వరరావు బొంత శివాజీ, ముక్కు రాములు,ఆదిమల్ల రాజశేఖర్, రాజు, ఆనంద్, గోపికృష్ణ, సైదులు, సత్యనారాయణ, ఎండి హుస్సేన్ అలీ, సుదర్శన్, తిరుమలరావు, బాలిబోయిన ఏడుకొండలు, కే నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలి

### ట్రాఫిక్ కానిస్టేబుల్ కటౌట్ బోర్డులను ఏర్పాటు

**చింతపల్లి, ఏప్రిల్ 14(జనంసాక్షి)**




చింతపల్లి మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం భాగంగా, నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే పై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాన్ని నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి,సందర్శించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే మూడు ప్రదేశాలలో ట్రాఫిక్ కానిస్టేబుల్ కటౌట్ సైన్‌బోర్డులను ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు అధిక శాతం నిర్లక్ష్యం, అతివేగం,ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు..

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**చింతపల్లి, ఏప్రిల్ 17(జనం సాక్షి)**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఐక్య వేదిక పిలుపు మేరకు ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ మొదట విడత లో భాగంగా చింతపల్లి మండలం ఘడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టి జి ఈ జె ఏ సి చింతపల్లి మండల నాయకులు కాశిరెడ్డి కృష్ణా రెడ్డి, బుడగపాక వెంకటేశం మాట్లాడుతూ రెండవ పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు ఏక కాలంలో విడుదల చేయాలని, ఎంప్లాయ్ మెంట్ హెల్త్ స్కీం వెంటనే ప్రకటించాలని, సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణి కుమారి, శ్రీలత,హేమ వెంకటేశ్వర్లు, సుమలత సువర్ణ, కృష్ణయ్య, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు...





## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### హాతి రామ్ నాయక్

**టేకులపల్లి,ఏప్రిల్ 17(జనంసాక్షి):**
ఉద్యోగ ఉపాధ్యాయుల 64 సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి ఇ డబ్ల్యు ఏ రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాథిరాం నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం టీజీజేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బోడు కాంప్లెక్స్ పరిధిలో బోడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసినటువంటి పిఆర్సి, పెండింగ్ డీఏలు, సిపిఎస్ రద్దు,ఓ పి ఎస్ అమలు, హెల్త్ కార్డులు, వివిధ రకాల 64 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో టీజీజేఏసీ ఉద్యమ కార్యచరణను ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల అందరినీ కలుపుకొని భవిష్యత్ కార్యాచర ణలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బాలాజీ నాయక్, దేవిలాల్, కిషోర్ గిరిబాబు, లక్ష్మణ్, సుమన్, పొట్టెమ్మ, ఉమా,జ్యోతి భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల పాలెంలో గ్రామ సూచిక బోర్డుల ఏర్పాటు

### గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనులు ప్రారంభం

### సర్పంచ్ చిట్యాల సునీత

**మాడుగుల పల్లి, ఏప్రిల్ 17( జనం సాక్షి):**
మండల పరిధిలోని కల్వల పాలెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు ఆధ్వర్యంలో గ్రామానికి నాలుగు వైపులా నూతన గ్రామ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో గ్రామంలో కనీసం గ్రామ సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో కొత్తగా గ్రామానికి వచ్చే వారు దారి తెలియక నానా అవస్థలు పడేవారని, ఆ ఇబ్బందులను తొలగించడానికి సల్కునూరు, ఎరుకల గుట్ట, పాములపహాడ్, భీమనపల్లి, బొమ్మకల్ గ్రామాల నుండి వచ్చే దారుల్లో నాలుగు బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామంలో వీధిలైట్ల సమస్యను పరిష్కరించామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రతి వీధిలో కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తీయించడం జరిగిందని వివరించారు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులతో కల్వల పాలెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సతీష్, అబ్రహం, సూర్యకుమార్, క్రాంతి, లక్కీ, లింగయ్య, దాసు, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాద బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలి

• గోల్డెన్ హావర్ పై అవగాహన • ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు





**టేకులపల్లి, ఏప్రిల్ 17(జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదం జరిగిన బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, వెంటనే వైద్యశాలలకు తరలించి చికిత్సలు అందించడం ఎంతో ముఖ్యమని, ప్రమాదం జరిగిన వన్ అవర్ లో సరైన వైద్యం అందించడంతో ప్రాణాలను కాపాడవచ్చు అని, ప్రమాదం జరిగిన తొలి ఒక గంటను గోల్డెన్ అవర్స్ గా పేర్కొంటారని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలం లోని లారీయూనియన్ ఆఫీస్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏరైవ్ - ఏలైవ్ కార్యక్రమంలో గోల్డెన్ అవర్స్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే తొలి ఒక గంటను గోల్డెన్ అవర్స్ గా పేర్కొంటారని, ఈ సమయంలో సరైన వైద్య సహాయం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ఎంతో కీలకమని, అంబులెన్స్ సేవలు వినియోగించ డం ద్వారా వేగంగా చికిత్స అందించవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్ ఐ పి. శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, 60 మంది లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.



రైతులు ధాన్యంలో తాలు లేకుండా

# తీసుకుని రావాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

**మునగాల, ఏప్రిల్ 17(జనంసాక్షి):**
మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా ధాన్యంలో తాలు, తప్ప లేకుండా, తేమశాతం 17 లోపు ఉండేలాగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాల్సిందిగా సూచించారు. వచ్చిన రైతులను సీరియల్ ప్రకారం రిజిస్టర్ నమోదు చేసుకుంటూ, ప్రతిరోజు తప్పనిసరిగా తేమశాతాన్ని పరీక్షిస్తూ, నాణ్యత తేమశాతం కలిగిన రైతుల ధాన్యాన్ని వెంటనే కాంటాలు జరిపి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, ఆకుపాముల వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, సెంటర్ నిర్వాహకులు గోపి, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా ఏప్రిల్ 17 జనంసాక్షి**



తెలంగాణ రాష్ట్రాన్ని దేశ విభజనతో పోల్చడం అంటే తెలంగాణ అమరవీరుల త్యాగాలను, కోట్లాది ప్రజల ఆకాంక్షలను, ఉద్యమ గర్వాన్ని అవమానించడం అని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు పార్లమెంటులో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ గురించి మాట్లాడుతుంటే తెలంగాణ ఎంపీలు దద్దమ్మలుగా కూర్చున్నారు తప్ప బిజెపి ఎంపీ మాట్లాడిన మాట లను వెనికి తీసుకోవాలని కూడా డిమాండ్ చేయలేదని త్రీవంగా విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యోగులు ప్రజల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను అవహేళన చేసే హక్కు ఎవరికీ లేదు.తేజేస్వీ సూర్య గుర్తుంచుకోవాలి ? తెలంగాణను భిక్షగా తెచ్చుకోలేదు? కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్నాం. తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియకపోతే ముందుగా చదవండి, తర్వాత ఈ నేల గురించి మాట్లాడండి. తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే ప్రతి శక్తికి ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టి సమాధానం ఇవ్వడం ఈ నేలకు తెలుసు. వెంటనే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. లేకపోతే తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమ శక్తి బీజేపీకి రాజకీయంగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు సమాధానం చెబుతారు.



చింతలపాలెం మండల కేంద్రంలో

# ఉద్యోగుల నిరసన ప్రదర్శన

**చింతలపాలెం(జనంసాక్షి)**
తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులు, అధికారులు,ఉపాధ్యాయులు,కార్మికుల వేదిక(టిఇఏఎం)ఆధ్వర్యంలో ఉద్యోగు ల సమస్యల పరిష్కారం కోరుతూ శు క్రవారం చింతలపాలెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగు లు పెద్ద ఎత్తున పాల్గొందాం -- హక్కులు సాధించుకుందాం అనే నినాదాలతో ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా అమలుకాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, హామీలు అమలయ్యేది ఎప్పుడు, ఉద్యోగుల కష్టాలు తీరేది ఎప్పుడు అని ప్రశ్నించారు.ప్రత్యేకంగా పీఆర్సీ అమలు,ఫిట్మెంట్ పెంపు,పెండింగ్ సమస్యల పరిష్కారం,పాత పెన్షన్ విధానం (రాఖా) అమలు వంటి కీలక అంశాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు.అనంతరం ఉద్యోగులు తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆత్రేయ,రిటైర్డ్ ఆర్ఐ వాసు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డులో గడప గడపకు నీటి సరఫరా

# అందించే దిశగా చర్యలు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని 14 వ వార్డులో గడప గడపకు నీటి సరఫరా అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని 14 , 15 వార్డులలో కౌన్సిలర్ల దగ్గుపాటి కవిత బాబురావు. నల్లగొండ సుజాత చంటి లు అన్నారు. శుక్రవారం వారి ఆధ్వర్యంలో పొనుగుపాటి అశోక్ ల్యాండ్ లో ఉన్న బోరు. ఎస్సీ కమిటీ హాల్ లో బోరు కలెక్షన్లు ఇస్తున్నామని తెలిపారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహకారంతో, ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో నీటి సరఫరా మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ట్యాంకర్లపై ఆధారపడకుండా, హుజూర్ నగర్ పట్టణ ప్రజలకు గడప గడపకు నీరు అందించాలనే లక్ష్యంతో అధికారులు కౌన్సిలర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయం చేస్తున్నారు. వార్డులలో ఉన్న భగీరథ కనెక్షన్లు, బోర్లు, బేతవోలు వాటర్ లైన్లకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా 14-15- వార్డుల కౌన్సిలర్లు దగ్గుపాటి కవిత బాబురావు. నల్లగొండ సుజాత చంటి లు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా తమ వార్డులో నీటి లైన్ కనెక్షన్లను మరమ్మతులు చేస్తూ ప్రతి ఇంటికీ నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లపూడి కళ్యాణ్, కొల్లపూడి దయాకర్, లచ్చిమల్ల నాగేశ్వరరావు, అలవాల ఉపేందర్, దుగ్గి సైదులు,. రేపాకుల రామకృష్ణ, అలవాల నరేష్, లింగం రవి, మమత, శవలమ్మ, రాణి, బెంజిమెన్, మామిడి రాజేష్, మామిడి సాగర్, దగ్గుపాటి రాజేష్, వినోదు, లక్ష్మణ్, అంజయ్య, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**



చింతలపాలెం మండల కేంద్రం లోని ఉపోదయ విద్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భం గా ఆ మహ నీయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం- డ్రైవర్లకు కంటి పరీక్షలు,హెల్మెట్లు పంపిణీ

**దమ్మపేట,ఏప్రిల్ 17(జనంసాక్షి):**
దమ్మపేట మండల పరిధిలోని వినాయక ఫంక్షన్ హాల్లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్య క్రమంలో మల్టీ జోన్-1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అంకిత్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆటో,లారీ డ్రైవర్లు సహా పలువురు వాహనదారులు ఈ సేవలను వినియోగించుకున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని 10 మంది వాహనదారులకు పోలీస్ శాఖ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సహకారంతో లైసెన్సులు మంజూరు చేశారు. అలాగే గిరిజన గ్రామమైన పూసుకుంటకు చెందిన 20 మంది యువకులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్,అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు,రాజకీయ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అసెంబ్లీ నియోజకవర్గంగా కొండమల్లేపల్లి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 (జనంసాక్షి):**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా ఒక పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు కొత్తగా ఏర్పడనున్నాయని విశ్వసనీయ సమాచారం. సూర్యాపేట అర్బన్ పేరుతో ఒక నియోజకవర్గం, నల్లగొండ జిల్లాలో మరో రెండు నియోజకవర్గాలు కొత్తగా ఏర్పాటు కానున్నట్లు తెలుస్తోంది. సూర్యాపేట జిల్లా కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాలు ఈ మార్పుల పరిధిలోకి వస్తాయి. ఈ మార్పులు 2026 ఏప్రిల్ నెలాఖరికి అమల్లోకి రానున్నాయి. అయితే నల్గొండ జిల్లాలో ప్రస్తుతం నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, నకిరేకల్, మునుగోడుతో కలిపి ఆరు నియోజకవర్గాలు ఉన్నాయి. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా అదనంగా మరో రెండు కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలున్నాయి. కొత్తగా ఏర్పడే రెండు నియోజకవర్గాలు నల్గొండ నగరపాలికలోని జనాభా అంతా ఒక నియోజకవర్గం, తిప్పర్తి, కనగల్, మాడ్గులపల్లి కలిపి నల్గొండ రూరల్ లేదా అర్బన్ పేరిట కొత్త అసెంబ్లీ స్థానం ఆవిర్భవించనుంది. రెండో నూతన నియోజకవర్గంగా కొండమల్లేపల్లి, పీఏ పల్లి, గుడిపల్లి, నాంపల్లి, చింతపల్లి మండలాలు కలిపి కొండమల్లేపల్లి నియోజకవర్గంగా ఏర్పడే అవకాశాలున్నాయి. కొండమల్లేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉండడంతో మండల ప్రజలతో పాటు పరిసర మండలాల ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

## డిమాండ్లను పరిష్కరించాలంటూ వినతి



**బీబీనగర్ (జనంసాక్షి ):**
టీజీఈ జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు శుక్రవారం భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ సి అమలు పెండింగ్ డి ఎ ఎస్, సి పి ఎస్, ఓ పి ఎస్, 63 అంశాలకు సంబందించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం ఉద్యోగుల పక్షాన తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎఖఖీఓఐం ప్రధాన కార్యదర్శి అంబటి హరి శివ కుమార్, మండల పరిషత్ సిబ్బంది పి ఆర్ టి యు, యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

బీబీనగర్ (జనం సాక్షి):
మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా పనిచేస్తున్న కూలీలకు శుక్రవారం పని ప్రదేశంలో గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో కూలీలు పని ప్రదేశాలలో అలసటకు గురై ఇబ్బందులు పడుతున్నారని దీంతో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, ఉపాధి హామీ పథకం మండల ఏపీవో కళావతి, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.





# ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

## బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతుల ఆవేదన

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు తక్షణమే చేపట్టాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం ఆరబోసిన రైతులు.. కొనుగోళ్లు చేపట్టకపోవడంతో యార్డు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో గత నెలరోజులుగా ముమ్మరంగా వరికోతలు జరుగుతున్నాయని, కోసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మార్కెట్ యార్డులో, రోడ్ల పక్కనో, రైతుల కల్లాల్లోనో ఆరబెట్టుకుని కోనుగోళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అకాల వర్షాల సంభవిస్తే ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటిపాలయ్యే అవకాశం ఉందని...ఈ క్రమంలో పగలనకా...రాత్రనకా పంటను కాపాడుకోవాల్సి వస్తుందని అన్నదాతలు తమ ఆక్రందన వ్యక్తం చేశారు. ఇది అదునుగా భావిస్తున్న దళారులు పండించిన పంటకు సరైన మద్దతు ధర చెల్లించకుండా పలు కారణాలతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ తమ కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రోజుల తరబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కేవీ రమణ ఉన్నారు.



# ఉపాధి హామీ కార్మికులకు పని దినాలను కల్పించాలి

**బీబీనగర్ (జనం సాక్షి):**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలో గొల్లగూడెం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు గతంలో తాగడానికి నీళ్లు మెడికల్ కిట్లు, నీడ కోసం టెంట్ ఉండేదని కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూలీలకు అందిస్తున్న మౌలిక వసతులు అన్నింటిని ఎత్తివేసారని విమర్శించారు. కూలి రేటు పెంచి కార్మికులకు పని దినాలను కల్పించాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండారి శ్రీరాములు, ఉపాధి కూలీలు లక్ష్మమ్మ , భాగ్యమ్మ, మేకల లక్ష్మమ్మ , సునీత గుండెబోయిన భారతమ్మ , పల్లవి, సరిత, శాంతమ్మ, లింగస్వామి పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి: తహశీల్దార్‌కు వినతి

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 17 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఈ జేఏసీ(తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో నాయకులు తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉండటంతో కుటుంబ, ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుచేయడం, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ను రద్దు చేసి ఓపీఎస్ విధానం పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1కి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలుచేయాలని, పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయడంతో పాటు 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యదుసింహారాజుతో పాటు ఆయా శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టి.జి.ఇ.జె.ఎ.సి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం



**చండూరు, ఏప్రిల్ 17 (జనంసాక్షి)**
టి.జి.ఇ.జె.ఎ.సి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు శుక్రవారం రోజు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనారు నాలుగు ప్రధాన డిమాండ్లపై మధ్యాహ్న భోజన విరామ సమయంలో చండూర్ డివిజన్ పరిధిలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమం తెలిపినారు జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున ఆర్డీవో శ్రీమతి వి శ్రీదేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆర్డిఓ, ఎండిఓ కార్యాలయాల వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధాన డిమాండ్లపై1, రెండో పి ఆర్ సి కమిషన్ పొడిగించకుండా కాలయాపన లేకుండా జూన్ 2 లోపు అమలుపర్చాలి. 2, ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 13 వేల కోట్లు వెంటనే విడుదల చేసి ఏక మొత్తంలో చెల్లించాలి. 4, కంట్రిబ్యూషనల్ పెన్షనర్ స్కీమ్ ను రద్దు పరచి ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలుపర్చాలి. పైన తెలిపిన నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘ కాలికంగా మిగిలియున్న 64 అంశాలను వెంటనే అమలుపరచాలి.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయ్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు చండూరు యూనిట్ లింగయ్య, కార్యదర్శి నిఖిల్, ట్రెజరర్ శ్రీకాంత్, ఎంపీడీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మండల రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కు సంబంధించి సంబంధించి రమాకాంత్ శర్మ, పెన్షన్ల సంఘం అధ్యక్షులు గోన సత్యనారాయణరావు, కార్యదర్శి రాజలింగం, కోశాధికారి పోలా జగతయ్య, పంచాయతీ సంఘం మండల అధ్యక్షులు ఏ కోటి కార్యదర్శి పి ప్రభువర్ధన్ రెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గంట శ్రీరాములు, కార్యదర్శి బోయపర్తి సాయిరాం,టిఎఇఓ సంగం జిల్లా ఉపాధ్యక్షులు బి నాగార్జున, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీను కుమార్, మన్యం వెంకన్న, రమ్యశ్రీ, మెడికల్ డిపార్మెంట్ నుండి ఎం పద్మ రజిని, తెలంగాణ పంచాయతీ మినిస్ట్రీయల్ సంఘం జిల్లా కార్యదర్శి వి నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పొడియం బాలరాజు



**మణుగూరు, ఏప్రిల్ 17 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పోడియం బాలరాజు ను నియమించారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముందుగా ఈ అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీజేపీ నాయకత్వాన్ని, కార్యకర్తలను సంయమనం చేసుకుంటూ, అందరినీ కలుపుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ , పార్టీ అభివృద్ధికి పాటు పడతానని, జిల్లాలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు కనుక అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని, వికసిత భారత్ కొరకు ప్రజలందరూ బీజేపీ తో కలిసి రావాలని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బుక్ ఎగ్జిబిషన్



**మధిర, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుక్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు, వివిధ విభాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందించేందుకు ఈ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ ఎగ్జిబిషన్లో సాహిత్యం, విజ్ఞానం, సాంకేతికత, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తదితర విభాగాలకు చెందిన అనేక పుస్తకాలు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. రవీంద్రా రెడ్డి ప్రారంభించి, పుస్తకాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. పుస్తకాలు మనకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి అని ఆయన తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ మేడం కూడా విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలను చదవాలని, అవి వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ బుక్ ఎగ్జిబిషన్ను సందర్శించి, తమకు అవసరమైన పుస్తకాలపై ఆసక్తి చూపారు. అధ్యాపకులు విద్యార్థులకు పుస్తకాల ఎంపికలో మార్గనిర్దేశం చేసి, చదువుపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించారు. అధ్యాపకేతర సిబ్బంది కూడా కార్యక్రమం నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లైబ్రేరియన్ డా. ఎస్ ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. సుజాత , అధ్యాపకులు డా. కే. రామకృష్ణ ,డా.వి నాగరాజు, పి శ్రీనివాస్, పి.లక్ష్మి నారాయణ, పి మాధురి, ఎస్.హారిక, కే.వెంకటేష్, షేక్ ఇమ్రాన్,ఎస్. జ్యోతి మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి



**మధిర, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ సరిహద్దు ప్రాంతం మడుపల్లి –తాళ్లూరు మధ్యలో కూలీలతో వస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం మిర్చి పనుల కోసం సుమారు 20 మందికూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ వత్సవాయి మండలం తాళ్లూరు సమీపంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడిపల్లికి చెందిన వేల్పుల అన్నపూర్ణమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదేవిధంగా 10 మందికి గాయాలు కాగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి క్షతగాత్రులను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ ప్రమాద సంఘటనలో అకాల మృతి చెందిన బా?ధిత కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# మిల్లర్ల దయాదాక్షిణ్యాల కోసం దాన్యం కొనుగోలు కేంద్రాల ఎదురుచూపులు

- ధాన్యం కొనుగోలు చేయని ఐకెపి కొనుగోలు కేంద్రాలు
- రైతులకు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్న కొనుగోలు కేంద్రాల సిబ్బంది





**పెనుబల్లి, ఏప్రిల్ 17(జనంసాక్షి)** ధాన్యం కొనుగోలు కోసం మిల్లర్ల అనుమతికి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు పడిగాపులు కా స్తున్నాయి. మరో పక్క కొనుగోలు కేంద్రాల్లో రైతులు అద్దె పట్టాలపై ధాన్యం రాశులు పోసి కాటాలు ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూపులు చూస్తున్నారు. పెనుబల్లి మండలంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు అనుమతి ఇవ్వకపోవడంతో రైతుల ధాన్యాన్ని కాటా వేయకుండా సిబ్బందిజాప్యం చేస్తున్నారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కొనుగోలు కేంద్రాలను ఎందుకు ప్రారంభించామా అని కొనుగోలు కేంద్రాల సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. మండలంలోని కొంతమంది రైతులు ఈ బాధలు భరించలేక, ఈ ఒత్తిళ్లకు గురి కాలేక పచ్చి వడ్లనే మధ్య దళారీలకు గిట్టుబాటు ధర లేకపోయినా అమ్ముకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఆరబోసిన రైతులు మాత్రం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అటు మిల్లర్ల నుంచి అనుమతులు రాక ఇటు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కాటాలు వేయక మధ్యలో రైతులు నలిగిపోతున్నారు. ఈ కొనుగోలు కేంద్రాలకు మిల్లర్ల అనుమతి వచ్చేలోపు రైతులు ఈ పడిగాపులు పడలేక మధ్య దళారీలకు తక్కువ ధరలకే ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో కొన్నిచోట్ల రైతులకు కనీస సౌకర్యాలు, మంచినీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# కల్లూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత పై ప్రతిజ్ఞ

**కల్లూరు ఏప్రియల్ 17(జనంసాక్షి)** అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకుని, కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణంలో ని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎస్సై హరిత ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలోజరుగుతున్నాయన్నారు. నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు బిరవల్లి మాధవ్ , ఉబ్బన రాంబాబు పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** మండలం లో వెల్వర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ తండ్రి పిట్టల సోమయ్య , అదే గ్రామానికి చెందిన చేవుల నరసింహ అనారోగ్యంతో మరణించగా. ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దండి భాస్కర్ పదవ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 17(జనంసాక్షి)** దండి భాస్కర్ భౌతికంగా మన మధ్య లేక పదేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలో గల ఆయన స్మారక స్తూపం వద్ద పదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రబాబు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ దండి భాస్కర్ ఎంతో ధైర్యశాలి అని, ఎంతటి విపత్తు వచ్చినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొనే వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. జర్నలిస్టుగా కూడా భాస్కర్ ప్రజల గొంతుకగా పనిచేస్తూ అధికారులను తన రాతలతో మేల్కొల్పే వారని తెలిపారు. ఆయన ఆశయాలను సాధించినప్పుడే మనం అర్పించే నిజమైన ఘన నివాళి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నగర కార్యదర్శి జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాది సాంబశివరెడ్డి, మేకల శ్రీనివాసరావు, మెడకంటి చిన్న వెంకటరెడ్డి , పగడాల మల్లేష్ , బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మోహన్ రావు, ఉన్నం రంగారావు, బానోతు రామకోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పోటు కళావతి, ఏపూరి లతా దేవి,సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ, ప్రజాపక్షం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఖమ్మం రూరల్ మండల విలేకరులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, ఉపేందర్, రంగారావు, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, అశోక్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తా

### టీ ఎస్ జె యు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన చారి

**భువనగిరి, ఏప్రిల్ 17 (జనంసాక్షి)**
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టూఏజ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా సొల్లేటి గోవర్ధన చారిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ ప్రకటించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోవర్ధన చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుంటానని పేర్కొన్నారు.టూఏజ సంస్థను జిల్లాలో మరింత బలోపేతం చేస్తూ, జర్నలిస్టుల ఐక్యత కోసం పనిచేస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు నారాగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త అంజనేయులు, కోశాధికారిగా గుర్రం నరసింహ, ఉపాధ్యక్షులుగా దిడ్డికాడి రాము, సంగిశెట్టి స్వామిదాసును ఎన్నుకున్నారు.గోవర్ధన చారి నియామకంపై పలువురు జర్నలిస్టులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్ పహాడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల నిరసన

**ఆర్డీవో వేణు మాధవరావుకు పెన్ పహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు**

**పెన్ పహాడ్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్డీవో వేణు మాధవరావు, తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డిలకు వినతిపత్రం అందించారు. పీఆర్టీయూ, డిటిఎఫ్, టీపీటీఎఫ్, యూటీఎఫ్, టీజీ యూఎస్, టీయూపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకున్న నాయకులు తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెరుగైన హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రప్రభుత్వం ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీ యస్ మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ కుమార్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అసోసియేట్ అల్లాడి సత్యనారాయణ, డిటిఎఫ్ మండల అధ్యక్షులు బొల్లేద్దు నరేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ ఆనంద్ భాస్కర్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంజీ, టీజీ యూఎస్ మండల అధ్యక్షులు దశరథ, సక్క, టి పి యు ఎస్ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనుష్ రావు, ఉపాధ్యాయులు శైలజ, స్నేహలత, పావని, సంధ్యారాణి, రఫియా, నాగయ్య, మసూద్, భద్రారెడ్డి, జిహెచ్ఎం రెడ్యా, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీకాంత్, సైదిరెడ్డి వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



## ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై టీజీఈజేఏసీ నిరసన



**చంద్రుగొండ, ఏప్రిల్ 17 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీజాక్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి రిపోర్టును వెంటనే అమలు చేసి జూన్ 2 నుండి అమల్లోకి తీసుకురావాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, పెన్షనర్లకు సంబంధించిన అన్ని ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అమలు చేయాలని, పిఎఫ్ ఖాతాల్లో ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర ఖజానాలో ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఏకమొత్తంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించాలని సూచించారు. మొత్తం 64 డిమాండ్లను ప్రభుత్వానికి సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు సుధాకరరావు, తిరుపతిరావు, దమయంతి, కిరణ్, రామకృష్ణ, రాంసింగ్, శ్రీనివాస్, రవి, లక్ష్మణ్, శ్రీను, వెంకటేశ్వర్లు, భద్రు, చంద్రశేఖర్, లాలు, వీరన్న, లోకేష్, శ్రీరాములు, రమేష్, నాగరాజు, కౌసల్య, ఆసియా సుల్తానా, ప్రవీణ, పద్మావతి, అరుణకుమారి, కృష్ణకుమారి, వాజీద్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పక్షపాతం లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు



ఆ అప్పులు రూ.రెండు లక్షల పై బడటంతో ప్రస్తుతం రుణమాఫీ కాలేదన్నారు. రూ.రెండు లక్షలు లోపు ఉన్న అందరి రైతుల రుణాలు మాఫీ చేసినట్లు వివిధ కారణాలతో 10 శాతం రైతుల రుణాలు మాఫీ కాలేదన్నారు. గత ప్రభుత్వం ఐటీడీఏ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి కార్పొరేషన్లను మూలన పడేసిందని దీంతో ఆయా వర్గాలు ఉపాధికి దూరం అయినట్లు తెలిపారు. వైరా నియోజవర్గం అభివృద్ధి పథకాల అమలుకు కేంద్రంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు వైరా నియోజవర్గం నుండే పథకాలు, ప్రాజెక్టులు ప్రారంభించేల ఒప్పించి. మెప్పించినట్లు తెలిపారు. పోడు భూములలో 5వేల బోర్లు వేయించిగిరిజన రైతుల నీటి కష్టాలు తొలగించినట్లు తెలిపారు. పారెస్టు అధికారులు రెవిన్యూ పట్టా ఉన్న భూమి ని ఫారెస్టు భూమి అంటూ దానిలో బోర్లు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా అడ్డకుంటున్నారని, ఆర్వోఎఫ్ఆర్ ఉన్న పోడు సైతం విద్యుత్ కనెక్షన్‌కు అడ్డు చెప్పుతున్నారని ట్రాన్స్‌కో ఏఈ వెంకన్న ఎమ్మెల్యే దృష్టికి తేవటంతో స్పందించిన ఎమ్మెల్యే కుంట భూమి విషయమే పెద్దతగాదాలు జరుగుతున్నాయని, రెవిన్యూ పట్టాకల్గిన రైతుల భూములలో అభివృద్ధికి అటంకాలు పెట్టి లేనిపోని వివాదాలకు దారితీయటానికి అస్కారం ఇవ్వవద్దన్నారు. మద్దతు ధర కల్పించటానికి మాధారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఎమ్మెల్యేకు అంగన్‌వాడీలు, ఐకేపీ మహిళలు స్వాగతం ఫలికారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఈవోగా ప్రమోషన్ పొందిన ఎంపీడీవో శ్రీనివాసరావును సన్మానించారు.

**గాదెపాడులో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**
గాదెపాడులో అభివృద్ధి పనులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో బీ.అశోక్‌కుమార్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఏఈలు వెంకన్న, నాగయ్య, మాజీ సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి, అజ్మీర నరేష్, అడ్డగోడ ఐలయ్య, కిలారి అప్పారావు, సర్పంచ్‌లు భూక్య రంజిత్‌కుమార్, అజ్మీర ఉమానరేష్, దారావత్ మంగీలాల్, దారావత్ వెంకటేశ్వర్లు, గుగులోత్ కృష్ణవేణి, హేమలతబాలాజీ,ఈసం మోతీరస్వామి, బానోత్ పద్మావతి, మేదరి వీరప్రతాప్, బానోత్ హీరాలాల్, నూనావత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలి

### టీజీజేఏసీ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో విజ్ఞప్తి

**టేకులపల్లి, ఏప్రిల్ 17(జనంసాక్షి):**
ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని టీజీజీఏసి టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జూన్ 2 వరకు ఖఖీఅ అమలు చేయాలి, పెండింగ్ బిల్లులను 2 విడతల్లో చెల్లించాలి,మే 1 నుండి హెల్త్ కార్డు అమలు చేయాలి, సిపిఎస్ రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అన్నారు.ఈ నాలుగు డిమాండ్ల సాధన కోసం 17-04-2026 న టీజీజేఏసీ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొదటి నిరసన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి, లంచ్ అవర్స్‌లో నిరసనలు తెలియజేస్తూ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయు లకు ఇచ్చే తెలంగాణ రెండవ పిఆర్సిని 51 శాతం సెంటిమెంట్తో వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వంనకు టీజీజేఏసీ టేకులపల్లి మండల శాఖ భాధ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన న్యాయపరమైన బకాయి లను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డిఏలు పిఆర్సి లను సకాలంలో అందేటట్లు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వా న్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రధానంగా ప్రభుత్వం ముందు పెట్టిన 61 డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాల తోటి చర్చలకు రావాలని సందర్భంగా పేర్కొన్నారు. అలాగే టీజీజేఏసీ టేకులపల్లి మండల శాఖ నిరసనలో భాగంగా నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంచేత గుర్తింపు పొందిన 206 సంఘాల చేత ఏర్పడిన టీజీజేఏసీ కార్యవర్గం చేసిన తీర్మానం ప్రకారం శుక్రవారం స్థానిక తహసిల్దార్ కు టేకులపల్లి మండల టీజీజేఏసీ తరుపున వినతిపత్రం అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో టేకులపల్లి ుఉఇఏంఅ మండల బాధ్యులు, పి ఆర్ టి యు




అధ్యక్ష,కార్యదర్శులు రమేష్ ,రమణ,మోతీలాల్, యుటిఎఫ్ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ,హరికుమార్, సిపిఎస్ సంఘము నాగునాయక్, టీఎస్ టిటిఎఫ్ పులసింగ్, వెంకట్రాం,దివ్యాంగ ఉద్యోగ ,ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మా నాయక్ , బోడ సుజాత ఇంకా వివిధ సంఘాల జిల్లా నాయకులు రామచందర్ , మాన్సింగ్,బాలాజీ, రవీందర్, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు సిద్ధాంతంపై విశ్వాసం కల్గిన గడ్డం బక్కయ్య

## ఎర్రజెండాతోనే ప్రజాసమస్యల పరిష్కారం

**కారేపల్లి,ఏప్రిల్17(జనంసాక్షి) :** మార్క్సిస్టు సిద్ధాంతంపై విశ్వాసం ఉన్న నేత గడ్డం పెద్ద బక్కయ్య అన్ని ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అని అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గడ్డం బక్కయ్యఅనారోగ్యంతో మఅతి చెందారు. ఆయన మృతదేహాన్ని శుక్రవారం సందర్శించి పార్టీ పతకాన్ని కప్పి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షత జరిగిన సంతాప సభలో మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా భూ పోరాటాలతో పాటు తునికాకు, కూలి రేట్లు, పాలేరుల వేతనాలు, సింగరేణి కాలరీస్ భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు, గ్రామ అభివఅద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) చేసిన పోరాటాల్లో గడ్డం పెద్దబక్కయ్య చురుకైన పాత్ర పోషించారన్నారు. బక్కయ్య మఅతి కుటుంబానికే కాక పార్టీ కూడా తీరని లోటన్నారు. ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.



సమాజ మార్పు కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. సీపీఐ(ఎం) సిద్ధాంతం పై అంచలంచల విశ్వాసంతో తుది వరకు పార్టీ సభ్యుడిగా కొనసాగిన కామ్రేడ్ బక్కయ్యను ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ హామీల అమలుకై ప్రజల్ని సమీకరించి పోరాటం నిర్వాహిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు. ఎస్పే నబి, ఆలేటి కిరణ్, మండల నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, పచ్చిపాల నరసింహారావు, పచ్చిపాల యాకేశ్వరరావు, స్థానిక సర్పంచ్ గూగులోత్ వం లక్ష్మిరాజు, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పచ్చిపాల సోమయ్య, రెడ్డెబోయిన జగ్గయ్య, గడ్డం విశ్వనాథం, బోడ రవి, కొమ్ము వెంకన్న, గుంపెనపల్లి నాగేశ్వరరావు, మోరపాక శ్రీను, ఎల్లబోయిన రామారావు, వెంకట్, శ్రీను, సెట్‌రాం, కొమరయ్య, యశోదమ్మ, సరమ్మ, ధనమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవో ఆధ్వర్యంలో నిరసన

## భోజన విరామ సమయంలో ప్రదర్శనలు

**దేవరకొండ, ఏప్రిల్ 17(జనంసాక్షి)** సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా, మరియు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం దేవరకొండ టీఎన్జీవో ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎన్జీవో అధ్యక్షురాలు రుణాదేవి మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సిపిఎస్ ను రద్దు పరచి ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న 62 డిమాండ్లను అమలు పరచాలని నిరసన వ్యక్తం చేస్తూ ఆర్డీవోకి వినతి పత్రము సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సెక్రటరీ జంగయ్య ,ట్రెజరర్ నాగరాజు నాలుగో తరగతి సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఇతర కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విఆర్ఏ వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 (జనంసాక్షి):** విఆర్ఎ వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్ లకు విఆర్ఏల వారసులు వినతి పత్రాలు అందించారు. రాష్ట్రంలో మిగిలిన విఆర్ఎల వారసులకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల వారసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన విఆర్ఏల వారసులకి 81, 85 జీవో ప్రకారం 3797 మందికి ఉద్యోగాలు కల్పించి ఉద్యోగ నియమ పత్రాలు అందించాలన్నారు. కానీ నేటికీ 30 నెలలు కావస్తున్న ప్రభుత్వం ఇంకా ఉత్తర్వులు ఇవ్వడం లేదని వీఆర్ఏల వారసులంతా మానసిక కుటుంబ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని గత 30 నెలల నుంచి ఉద్యోగ నియమాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ కార్యాలయాలలో ఉద్యోగ నియామక పత్రాలు తొందరగా ఇవ్వాలని రాష్ట్ర ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. మా సమస్యలు దృష్టిలో పెట్టుకొని మా కుటుంబాలకు భరోసాను కల్పిస్తూ వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే మా కుటుంబాలతో కలిసి ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. వినతి పత్రం అందచేసిన వారిలో కొండమల్లేపల్లి విఆర్ఏ వారసుల మండల అధ్యక్షుడు బొడ్డు రామకృష్ణ , కాటి నగేష్ ,కాటి జానీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు, కాంటాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు కొరత లేకుండా చూడాలన్నారు.సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం తక్కువగా ఉండేవిధంగా తూర్పారబెట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు.వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపాముల సుధీర్, ఉప సర్పంచ్ ఉయ్యాల ఆదినారాయణ, పాలకవర్గ సభ్యులు,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కుంట్ల వెంకట్ నాగిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుమలరావు, అబ్దుల్ కరీం, పట్టణ ఉపాధ్యక్షుడు బైరు నాగరాజు, నాయకులు ఏలుగూరి వీరయ్య, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, పిండిగ విజయ్, గార్లపాటి వెంకట్ రెడ్డి, రాపర్తి నాగరాజు, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బంధం విష్ణు నాని,గ్రామ పెద్దలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు క్షేమమే ధ్యేయం

తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు జన్నారెడ్డి వివేక్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఏపీఎం ఝాన్సీ ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో రైతులకు భరోసా
- క్వింటాల్‌కు రూ.2999/- వరకు మద్దతు ధర
- మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి



**మర్రిగూడ, ఏప్రిల్ 17(జనం సాక్షి )** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండల మండలం లో యరగండ్లపల్లి గ్రామం లో మర్రిగూడ మహిళా సమైక్య (ఐకేపీ) ఆధ్వర్యంలో మరియు యరగండ్ల పల్లిలో, శివన్నగూడ ప్రాథమిక రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో శివన్నగూడ, కుదబక్షపల్లి గ్రామాల్లో మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ , మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి , వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,ఏపీఎం వెంకటేష్,మాల్ మార్కెట్ డైరెక్టర్లు తో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి మాట్లాడుతూ "రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలి. దళారులను నమ్మి మోసపోవద్దు. మన రైతు ప్రభుత్వం, ముఖ్యమంత్రి దొడ్డురకం వడ్లకు క్వింటాల్‌కు రూ.2399/- మద్దతు ధర ప్రకటించారు. సన్నరకం వడ్లకు రూ.2499/-తో పాటు అదనంగా రూ.500/- బోనస్ ఇస్తున్నారు. అంటే సన్నరకం వడ్లకు మొత్తం రూ.2999/- వస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్లు మాతంగి నర్సింహా, రామావత్ సూర్య, సర్పంచ్‌లు రాపోలు గిరి, వల్లంల సంతోష్, పందుల జంగయ్య, లపంగి నర్సింహా, గుణగంటి నర్సింహా, రమావత్ లక్ష్మణ్, శిరసావాడ బిక్షం, మాజీ సర్పంచ్‌లు జంగిలి రవి, కాకుళవారం అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, వనపర్తి యాదయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, మాతంగి నవీన్, కొట్టం శ్రీనివాస్, నజీర్, సిలువేరు యాదయ్య, బొమ్మిడి దర్శన్, సిర్పంగి శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్, శిరగోని గణేష్, రామావత్ పాండు, దుసరి యాదయ్య, కొంపల్లి గిరి, బిచ్యాల సత్తయ్య, గండు సత్తయ్య, డీలర్లు ఊరిపాక్క మహేందర్, రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్, పోలగోని అబ్బయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఉడుతల లవకుమార్, గ్యార వెంకటేష్, గ్రామ సెక్రటరీ ఇరిగి శ్రవణ్ కుమార్, ఏఈవో శ్రీలత, మహిళా సంఘం అధ్యక్షురాలు పులిమామిడి అరుణమ్మ ముత్యం రెడ్డి, వివోఏ బొమ్మిడి యాదయ్య, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి :ఉద్యోగుల జేఏసీ డిమాండ్





**తుంగతుర్తి ఏప్రిల్ 17 (జనంసాక్షి)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ఆ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా జేఏసీ పనిచేస్తుందని అందులో భాగంగానే మధ్యాహ్న భోజన విరామ సమయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు, రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం తో ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలని రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి అని అన్నారు అంతేకాక సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి అని అన్నారు, అంతేకాక పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గుజ్జ భాస్కర్, పోతరాజు చంద్రశేఖర్, జాటూతు రాజన్న, చిత్తలూరి శ్రీరాములు, రుద్ర మహేందర్, మల్లెపాక మహేందర్, నవీన్ ప్రసాద్, కార్తీక్ రెడ్డి, గొడుగు అబ్బయ్య, వెంకట్ రాములు, దిండి రమేష్, నర్సిరెడ్డి, విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్, పుల్లయ్య, కీర్తి రెడ్డి రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

## ఉమ్మడి జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వర్లు



**తుంగతుర్తి మార్చి 17 (జనంసాక్షి)**

సమాజంలో ఉన్న పేద ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని ఉమ్మడి జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో మొదటిసారిగా సూర్యాపేట జిల్లా గవర్నర్గా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి తన స్వగ్రామమైన తుంగతుర్తి కి రావడంతో విశ్రాంతి ఉద్యోగులు భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లయన్స్ క్లబ్ సభ్యుడు సేవా దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు మొదట సారి సూర్యాపేట లైన్స్ సభ్యులు చేరి, అధ్యక్షులుగా రాణించి, అనంతరం సేవలను గుర్తించి నేడు ఉమ్మడి జిల్లా సెకండ్ వైస్ గవర్నర్గా పదవి పొందడం చాలా సంతోషంగా ఉందని దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు ప్రస్తుతం ప్రపంచంలో 210 దేశాల్లో లైన్స్ క్లబ్ సేవలు పేదలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. రామన్న రోజుల్లో ప్రతి గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత ఆపరేషన్లు, కార్పోరేట్ సాయి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో నూతన లైన్స్ క్లబ్ భవనానికి, తాను శయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోలవరపు సంతోష్, కోశాధికారి గుండగని రాము, క్లబ్బు కోఆర్డినేటర్లు పులుసు వెంకటనారాయణ, డాక్టర్ వైలెన్ చారి, యాదగిరి గౌడ్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఓరుగంటి సుభాష్ ఓరిగంటి శ్రీనివాస్, గుడిపాటి సైదులు ,గుడిపూడి లక్ష్మణరావు ఎనగందుల గిరి, అభిలాష్, వెంకన్న, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాల్లో రైతాంగ సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

### వీరేపల్లి వెంకటేశ్వర్లు

**మడుగులపల్లి, ఏప్రిల్ 17( జనంసాక్షి):**

మండలంలోని గంద్రవానిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి చేతులు దులుపుకుందని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువైందని విమర్శించారు.రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా కాంటాలు సరిగ్గా నిర్వహించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి రామ్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు మునగాల నారాయణరెడ్డి, సంకలమది వెంకటరెడ్డి, నాగిరెడ్డి, సరిత, నాగమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండాలన్నదే

# 'అరైవ్ అలైవ్' లక్ష్యం

**చింతపల్లి, ఏప్రిల్ 17(జనం సాక్షి)**

ప్రతి ఒక్కరు సరక్షితంగా ఉండాలన్నదే అరైవ్ అలైవ్ లక్ష్యం అని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు..

చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్స్ వద్ద అరైవ్ అలైవ్ 5వ రోజు కార్యక్రమం భాగంగా గోల్డెన్ అవర్ రెస్పాన్స్ శిక్షణా కార్యక్రమంను మండల వైద్య అధికారి సమన్వయంతో నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో రోడ్డు మరణాలను తగ్గించడంలో అరైవ్ అలైవ్ ప్రభావం చూపుతోందన్నారు.'గోల్డెన్ అవర్'లో సీపీఆర్ వంటి ప్రాణరక్షణ చర్యలపై అవగాహన పెంపొందితే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. బాధ్యతాయుత పౌరులే రోడ్డు భద్రతకు మూలం, అని తెలిపారు...

## శ్రీరాంసాగర్ నుండి రైతాంగానికి

# పూర్తిస్థాయిలో నీరందించాలి

### - రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

**మునగాల, ఏప్రిల్ 17(జనంసాక్షి):**

శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వ పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద వహించి రైతాంగానికి పూర్తి స్థాయిలో నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో రైతు సంఘం మండల మహాసభ చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాం సాగర్ ఆయకట్టుకు సక్రమంగా నీరు రాక ఈ వేసంగిలో వరి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాల్వ చివరి భూములకు సాగు నీరే అందటం లేదన్నారు. కాల్వ పరధిలోని రైతులకు సరైన పంటలు పండక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రైతులు పండించిన వరి పంటలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని సూచించారు. యూరియా యాప్ తో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఈ విధానాన్ని తొలగించి పాత పద్దతినే కొనసాగించాలన్నారు. రైతు భరోసా పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతాంగానికి సకాలంలో పెట్టుబడి సహాయం అందటం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆరోపించారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న నెమ్మికల్ లో జరిగే జిల్లా రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రైతు సంఘం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మీ, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, పార్టీ నాయకులు దేవరం వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, జూలకంటి కొండారెడ్డి, గోగిరెడ్డి వెంకటరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న ప్రధాన సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీజీఈ జేఏసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, ప్రొగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాకృష్ణ టీజీఈ జేఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె.జానిమియా, అడిషనల్ సెక్రటరీ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితెందర్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.పీఆర్సి ఏర్పాటై 30నెలలు పూర్తయినందున ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్ తో తెలంగాణాలో 2వ పీఆర్సి అమలు చేయాలన్నారు. పీఆర్సి గడువు పొడిగించవద్దని, వెంటనే పీఆర్సి నివేదిక తెప్పించి జూన్ 2 లోపు పీఆర్సి అమలు చేయాలన్నారు.ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ.1300 కోట్లను వెంటనే విడుదల చేసి పెన్షనర్ల కుటుంబాల ఇబ్బందులను తొలగించాలని కోరారు. కొత్త ఇహెచ్ఎస్ స్కీం విధి విదానాలను వెంటనే రూపొందించి, మే 1నాటికి ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్దరించాలని, 2004 సెప్టెంబర్ 1కి ముందు నియమతులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న 64 అంశాలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిజిఈ జేఏసీ కో చైర్మన్లు సోమయ్య, ఆకాష్ వర్మ, అంజయ్య,కృష్ణారెడ్డి,వి.వెంకటేశ్వర్లు, రాంబాబు, జహంగీర్, శ్రీనివాస్, సెక్రటరీ దున్న శ్యామ్, రవికుమార్, యాదగిరి, వెంకటయ్య, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి సిహెచ్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గుర్రంపోడు తహశీల్దార్ కరుణశ్రీకి వినతి పత్రం అందిస్తున్న వీఆర్ఎల వారసులు

## వీఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించుట



**గుర్రంపోడు ఏప్రిల్ 17(జనంసాక్షి)** విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వీఆర్ఎల వారసులు శుక్రవారము మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్.కరుణశ్రీకి వినతి పత్రం అవదజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామిలను అమలు చేయాలని వీఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఎ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం. 81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఎ డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 18,758 మంది వీఆర్ఎలకు ప్రభుత్వం పోస్టింగ్లు ఇచ్చింది. మిగతా 3,797 మంది వీఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 2 సంవత్సరాలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది. జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్ఎ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 2 సంలుగా ఎదురు చూస్తున్నాము. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రిఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా వీఆర్ఎ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 340 మందికి పైగా విఆర్ఎలు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎలు అనారోగ్యాలకు గురవుతున్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, ఎంఎల్ఎ, ఎంఎల్సీలను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి మా సమస్యలు విన్నవించినా, పలు రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు. ఇంకా ఎన్నాళ్ళు ఈ నిరీక్షణ. ఈ చావులకు అంతం ఎప్పుడు. ఇంకా ఎంతమంది చనిపోతే ఈ ప్రభుత్వానికి కనికరం కలుగుతుంది. సంవత్సరాలుగా 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలం చేస్తున్నాము. రెవెన్యూ సదస్సులో రైతుల నుండి వచ్చిన 8.9 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాము. అనారోగ్యంపాలైన తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్ఎలుగా 10 సంలకు పైగా విధులు నిర్వహిస్తున్నాము. 81 సంల విఆర్ఎ వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత, అనుభవంఅర్హతలున్నవారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు. ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది. వారసత్వ విఆర్ఎల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాల్సిన పని లేకుండా తండ్రుల స్థానంలో వారి వారసులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడమే ప్రభుత్వం చేయాల్సిన పని. ప్రభుత్వానికి భారం కూడా పెద్దగా పడదు. కావున 61 సంలు వయస్సు పైబడిన 3,797 మంది విఆర్ఎల వారసులకు వారి తండ్రి స్థానంలో ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి, దళిత, బలహీనవర్గాలకు చెందిన విఆర్ఎల కుటుంబాలను ఆదుకోగలరని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వీఆర్ఎల వారసులు గోగు ఆంజనేయులు, తూటిపల్లి అయోధ్య, తూటిపలల్లి కృష్ణ, గుండెబోయిన రాంభిక్షం, మేడివెంకన్న, గోడుగు పిచ్చమ్మ, సంకటి పవన్ తదితరులు ఉన్నారు.



# టీఆర్పీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

**సూర్యాపేట (జనంసాక్షి):**
కుల గణన ద్వారానే సింహ భాగం ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని అనేక సందర్భాల్లో పాలకుల దృష్టికి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీసుకెళ్లారని, కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్నపై సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్న కృషి వలనే కులగణన వివరాలను విడుదల చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి శుక్రవారం టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ తో పాటు నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యంగా తీసుకువచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృషిని బహుజన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, ఉపాధ్యక్షురాలు వర్రె కవిత, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత,ఆత్మకూరు(ఎస్) మండలాధ్యక్షులు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్,కుంభం వెంకన్న యాదవ్, సూపర్ సైదులు, వెంకటేష్,నేలచర్ల మధు, ప్రజాపతి,లింగాల సైదులు, ఛాంప్లా, ఉపేందర్, బోడపట్ల మధు గౌడ్,వెంకన్న, రఘు మోహన్, గట్టు గోపి, సుమన్, దీప మాల,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మహా నిరసన



**యాదాద్రి జిల్లా ,తుర్కపల్లి ,ఏప్రిల్ 17 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో మహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ నాటికి పిఆర్సి అమలు పరచాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమల్లోకి తెస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులను జారీ చేయాలని, సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిసి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటు పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని ,గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, తెలంగాణ రెండవ పిఆర్సిని శివశంకర్ కమిటీ నుండి తెప్పించుకుని, 51% ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని, 13 వేలకు పైగా ఉన్న ఉద్యోగుల పెన్షన్లు పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒక్కసారిగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

ఆదేశాలు జారీ చేశారు.జైలు పరిపాలనలో పారదర్శకత ఉండాలని, ఖైదీలకు మానవీయ విధానంలో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఖైదీల పునరావాసానికి సంబంధించిన కార్య క్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీలో కారాగార శాఖ అధికారులు, హైదరాబాద్ రేంజ్ డీఐజీ ప్రిజన్స్ డాక్టర్ డి.శ్రీనివాస్,నల్గొండ డిఎస్ జెఏ ఆర్.శోభన్ బాబు, సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెండెంట్ బి.సుధాకర్,సిబ్బంది పాల్గొన్నారు.




# కల్వకుంట కవిత నాయకత్వంలో ఈ నెల 25న కొత్త పార్టీ

## తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
తెలంగాణ ఏర్పాటు కోసం కల్వకుంట కవిత ప్రజల్లో కెళ్ళి పోరాడుతున్నదని తెలంగాణ జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసమర్ధ ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు సమయంలో కొత్త పార్టీలు ఆవిర్భవించడం సహజమేనని, అమరుల ఆకాంక్షల నెరవేర్పు కొరకు కవితక్క నేతృత్వంలో నూతన పార్టీ ఆవిర్భవించబో తుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు ప్రజల కు ఏంమేలు చేశాయని వ్యాఖ్యానించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు రాష్ట్రనీ ఏర్పడిందన్న పేరే తప్ప ఒరిగిందేమీ లేదని దుయ్యబడ్డారు. జాగృతి కవిత తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించిన సందర్భంలో ప్రజలు రాష్ట్రం ఏర్పడిందన్న సంతృప్తిగా లేరని గమనించి ప్రజా సమస్యలను పరిష్కార మార్గంలో తేచ్చేందుకు కొత్తగా పార్టీ ఏర్పాటు చేసి ప్రజల ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ప్రజల కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలు అధికారంలో ఉండడానికి ఏమాత్రం తగదని ఆయన అన్నారు. ప్రజల బాగోగుల కంటే పార్టీల నాయకులు వారి పదవులు కాపాడుకోవడం, ఆస్తులు సంపాదించుకోవడానికి ప్రాధాన్యతరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా నెలకొని ఉన్న సమస్యలను కాంగ్రెస్ గాని, బిఆర్ఎస్ గాని పరిష్కార మార్గం చూపలేదు అన్నారు. అందుకే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతనంగా పార్టీ ఏర్పాటు చేసి ప్రజలను మమేకం చేసుకొని ఉద్యమాల దిశగా కవితక్క అడుగులు వేస్తుందని కవితక్క ఆశయాలకు ప్రజల మద్దతు వారి దీవెనలు ఉంటాయని ఆయన వివరించారు.

**పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ**
ఈ సందర్భంగా ఈనెల 25న నూతన పార్టీ ఆవిర్భావ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ రావు, మందడి సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, జిల్లా నాయకులు ధరావత్ లక్ష్మణ్, చంటి, నరసింహారావు, రాహుల్, నాగుల్ మీరా, వేణు, నకరికంటి చిరంజీవి, ధారావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

